సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

జిల్లా కలెక్టర్‌కు ఏపీఎన్జీవో అసోసియేషన్ అభినందన

కాకినాడ, మేజర్ న్యూస్ : మే 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించినందుకు కాకినాడ జిల్లా కలెక్టర్ జే.నివాస్‌ని కాకినాడ కలెక్టరేట్‌లో శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు గుద్దటి రామ్‌మోహన్‌రావు, కార్యదర్శి పేపకయాల వెంకటకృష్ణ కలిసి జిల్లా కలెక్టర్‌కి పుష్ప గుచ్చంనిచ్చి శాలువా కప్పి సన్మానించారు.

ఈ సందర్భంగా గుద్దటి రామ్‌మోహన్‌రావు కలెక్టర్‌తో మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం గతం కంటే ఎక్కువగా నమోదు అయ్యిందని, స్వీప్ ద్వారా ఓటరుని చైతన్యం చేసి పోలింగ్ బూత్ వరకు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చక్కగా చేసారని, ఉద్యోగ, ఉపాధ్యాయులు, పోలింగ్ సిబ్బంది చాలా బాగా పని చేశారని, రాత్రి అయ్యేవరకు పోలింగ్ జరిగినా ఉద్యోగులు కష్ట పడి పనిచేశారని వారందరికీ అభినందనలు తెలిపారు. మరియు ఇటీవల కాంట్రాక్టు ఉద్యోగులను 01.04.2024 నుండి రెగ్యులర్ ఉద్యోగాస్తులుగా పరిగణించినవారి అందరికి కూడా జీతమును త్వరితగతిన ట్రేజరి ద్వారా ఇప్పించవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవోస్ సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, కాకినాడ తాలూకా అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కరప తాలూకా అధ్యక్షులు బి.రవి, ప్రతిపాడు తాలూకా అధ్యక్షులు ఆర్.రాంబాబు, స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్, ఆర్ & బి జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, కాకినాడ కార్యనిర్వాహక కార్యదర్శి నరేష్, హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు చటర్జీ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాల పెంపునకు క్యాంపులు దోహదం

-సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో జిల్లా కలెక్టర్ నివాస్

సామర్లకోట, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపునకు సమ్మర్ క్యాంప్‌లు ఎంతగానో దోహద పడతాయని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అన్నారు. సామర్లకోట మండలం ఉండూరు లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో "కిండర్ వండర్" ఎతమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా కలెక్టర్ జె. నివాస్ విచ్చేసి పాల్గొన్నారు. తొలుత ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా, సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని దేవుని శ్లోకంతో ప్రారంభించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి, వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవడానికి ఇటువంటి కాంప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకున్న వివిధ అంశాలను ప్రతీ ఒక్కరూ జీవితంలో సద్వినియోగ పరుచుకోవాలని, తార్కికశక్తిని, దేహధారుడ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, సృజనాత్మకత, గాన నైపుణ్యం మొదలైన విభాగాలలో వారి అభిరుచులను పెంపొందించుకోవడానికి ఈ "సమ్మర్ క్యాంప్' ఎంతగానే ఉపయోగ పడుతుందని మరియు విద్యార్థులకు సంగీతం, కుకింగ్, పిరమిడ్స్, శ్లోకాలు, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, నృత్యం, కోడింగ్, స్టోరీ టెల్లింగ్, గుర్రపు స్వారీ మొదలైన విభాగాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో సరియైన శిక్షణ ఇవ్వబడిందని ఆమె తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ప్రారంభం నుండీ ఎంతో ఉత్సాహంగా జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు అన్ని విభాగాలను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకున్నారని మరియు విద్యార్థినీ విద్యార్థులకు సకాలంలో అవసరమైన పౌష్టిక ఆహారం, రుచికరమైన స్నాక్స్ అందించబడ్డాయని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, తమ భవిష్యత్తుకు చక్కటి దిశానిర్దేశం ఏర్పాటు చేసుకోవడానికి ఇటువంటి సమ్మర్ క్యాంప్స్ చాలా ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పలు గీతాలను, శ్లోకాలు ఆలపించి, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేసి, మరియు విభిన్న రీతులలో విలురకాల పిరమిడ్స్ నిర్మించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్యాంప్ లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు, రూపొందించిన చిత్రాలు చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి రథోత్సవం

సామర్లకోట, మేజర్న్యూస్ : వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన మహోత్స వం పురస్కరించుకుని శనివారం శ్రీ వాసవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోసామర్లకోటపెద్దబజార్‌లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రార్థన మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ అనంతరం 108 కలశములతో ప్రదక్షిణ, అమ్మవారి మూల విరాట్‌కు 11రకములద్రవ్యములతోఅభిషేకకార్యక్రమం నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధుల మీదుగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, శ్రీ వాసవి వనిత క్లబ్, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు,వాసవి యంగ్ బాయ్స్, వాసవి యూత్ పాల్గొన్నారు

వైభవంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమం

- పాల్గొన్న భక్తులు

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక మెయిన్‌రోడ్‌లో గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన మహోత్సవాలు పురస్కరించుకుని కమిటి ఆధ్వర్యంలో శనివారం దేవస్థానం నందు అమ్మవారి ఆలయ ంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్కి సుప్రభాత సేవ, అమ్మవారి మూలవిరాట్‌కు 11 రకాల ద్రవ్యాలతో అభిషేకం, అనంతరం పుర వీధుల గుండా కమిటి ఆధ్వర్యంలో పల్లకి సేవ నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, వాసవీ క్లబ్ సభ్యులు, పట్టణంలో గల పలువురు ఆర్యవైశ్యులు, మహిళలు, పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జగన్మాత వాసవి మాత త్యాగం, సేవ యావత్ ప్రపంచానికి ఆదర్శం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : జగన్మాత వాసవి మాత త్యాగం, సేవ యావత్ ప్రపంచానికి ఆదర్శమని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మద్దుల నాని అన్నారు. వాసవి మాత జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, సహస్ర గులాబీ అర్చన, నవపండ్లరసాల అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యి మావిడి పళ్ళు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. చైర్మన్ కక్కిరాల సూరిబాబు, పద్మావతి దంపతులు అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మట్టే ప్రసాద్, నాళం శ్రీనివాస్ ,తుమ్మలపల్లి నాగ రమేష్, దేవత ప్రసాద్,కొల్లేపర శ్రీనివాస్,కొత్త మాసు వాసు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యూ-జూప్రాజజు-2024 ఫలితాలలో స్టేట్ ర్యాంకులతో ఆదిత్య జయకేతనం

కాకినాడ,మేజర్న్యూస్ : శనివారం ప్రకటించిన TS-EAPCET-2024ఫలితాలలోఆదిత్య విద్యార్థులు అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి విద్యా రంగంలో ఆదిత్య శిక్షణాపటిమను, ఆధిక్యతను మరొక్కమారు నిర్ద్వంద్వంగా ఋజువుచేసారు. యూ-జూప్రాజజు స్టేట్ ఫలితాలలో ఎన్.హెచ్.డి.ఎస్.ఎస్. రవి కిరణ్ 40 వ ర్యాంకు, ఎమ్.విశ్వక్ 74వ ర్యాంకును సాధించారు. ఆర్.ఎం.ఎస్.ఎస్. రాంగోపాల్ 133వ ర్యాంకు, ఎం.విశ్వంత్ 155వ ర్యాంకు సాధించారు. ఇంకా మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు. అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి. ఆదిత్య విద్యారంగంలో అగ్రగామినని ఋజువు చేసుకొందని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రణాళికలు రూపొందించటం వల్లనే ఇలాంటి అద్భుత విజయాలను ఆదిత్య విద్యార్థులు సాధిస్తున్నారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె.దీపక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ఐఐటి ప్రిన్సిపాల్ జె. మెయిన, కో-ఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి.రాఘవరెడ్డి, ఎస్.పి. గంగిరెడ్డి, పి.సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ఆవిష్కరణల ప్రదర్శన

అల్లవరం, మేజర్ న్యూస్ : ఓడల రేవు స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము మరియు ఇన్‌స్టిట్యూట్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల ఆవిష్కరణల ప్రదర్శన జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి వి.ఎస్.ఏ. ఆధ్వర్యంలో, ఎలక్ట్రికల్ విభాగం హెచ్ఓడి డాక్టర్ ఎస్. శ్రీకాంత్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్ అతిథులుగా విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఇంజనీరింగ్ నైపుణ్యాల సహాయంతో విద్యార్థులు స్వయంగా ఒక బ్యాటరీ కారును, అలాగే విభిన్న ప్రతిభావంతులు సులభంగా వినియోగించుకునే విధంగా తయారుచేసిన వీల్ చైర్‌ను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. వీటితోపాటు వివిధ నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. ముఖ కవళికలను కదలికలను బట్టి తల ఎటు తిప్పితే ఆ వైపు నడిచే వీల్ చైర్ విభిన్న ప్రతిభావంతుల సమస్యకి ఒక కొత్త పరిష్కారాన్ని సూచిస్తుందని అతిథులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ టీ.వీ. జనార్ధన రావు, పరిశోధన అభివృద్ధి సంచాలకులు డాక్టర్ బి.వి.రామన్, ఇన్‌స్టిట్యూట్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఆలపాటి రామకృష్ణ, కార్యనిర్వహణాధికారి ఎ.వై.ఆర్.వి. ప్రసాద్, వివిధ విభాగాధిపతులు కే.శివ నారాయణ, డాక్టర్ ఏ.ప్రవీణ్, డాక్టర్ బి.ఎస్.ఎన్.మూర్తి,డాక్టర్ పి.సుబ్బారావు, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, చివరి సంవత్సరం చదివి ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెల్లో పారిశుద్యం మెరుగుకు చర్యలు

- ఇఓ & పిఆర్‌డి సత్యనారాయణమూర్తి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరియు వేసవి దృష్ట్యా పల్లెల్లో పారిశుద్యం మెరుగుకు ప్రత్యేక కార్యాచరణ ఎంపిడిఓ ఎం.ఉషారాణి సూచనల మేరకు రూపొందించినట్లు ఇఓ&పిఆర్‌డి(ఇన్‌చార్జి)నక్కా సత్యనారాయణ మూర్తి తెలిపారు. శనివారం మండల పరిధిలో గల పలు గ్రామాలలో ఆయన పర్యటించి గ్రామాలలో పారిశుద్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందేలా చూడాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. అలాగే ప్రతీరోజు సాయంత్రం పూట ఫాగింగ్ చేయాలని దీనివలన దోమలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. చెత్త, మురుగు, వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. దీనిలో భాగంగా గోరింట గ్రామంలో సచివాలయాన్ని ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆర్య వైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 1021 జయంతి వేడుకలను వాసవి క్లబ్ ఎస్.ఎస్.ఎస్. విజయం ఆధ్వర్యంలో వల్లి దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం వద్ద వాసవి మాతకు కుంకుమ పూజ జరిపారు. వచ్చిన వారికి ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పేరూరి నాగేశ్వరరావు, పట్నాల నాగరాజు, వెచ్చా నాగ వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీకాకోళపు సత్యనారాయణ, యలమర్తి శ్రీనివాస్, నాగబాబు, పులవర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామిదర్శనానికి పొటెత్తిన భక్తులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు, మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,95,300/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.94,492/-లు, కేశఖండన ద్వారా రూ.11,400/-, తులాభారం ద్వారా రూ.400/-, స్వామి వార్కి కానుక ద్వారా రూ.3000/- మొత్తం రూ.4,04,592/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలోని శ్రీ మహాలక్ష్మీ క్షత్రియ ఫ్యామిలి రెస్టారెంట్ సీజ్

- బ్రాండ్ దుర్వినియోగపరుస్తున్నారన్న ఫిర్యాదుపై చర్యలు

కాకినాదరూరల్,మేజర్న్యూస్ : క్షత్రియ ఫుడ్స్ బ్రాండ్ దుర్వినియోగపరుస్తున్నారని కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలోగల శ్రీ మహాలక్ష్మీ క్షత్రియ ఫ్యామిలి రెస్టారెంట్ యాజమాన్యంపై క్షత్రియ ఫుడ్సన అధినేత జె.వి.సుబ్బరాజు కోర్టుకి పిర్యాదు చేయగా హైదరాబాద్ నుండి తెలంగాణ జిల్లా కోర్టు అడ్వకేట్ కమీషన్ను ఏర్పాటు చేసింది. అడ్వకేట్ నవీన్ కుమార్, అడ్వకేట్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి తిమ్మాపురం పోలీసులతో కలిసి శ్రీమహాలక్ష్మీ క్షత్రియ ఫ్యామిలి రెస్టారెంటుకు వెళ్ళి బోర్డులను, రికార్డులను, క్షత్రియ బ్రాండ్ మెటీరియల్‌ను సీజ్ చేసారు. కాకినాడ ఎల్.బి.నగర్ లోగల క్షత్రియ ఫుడ్స్ అధినేత జె.వి. సుబ్బరాజు క్షత్రియ పేరుపై రిజిస్టర్ ట్రేడ్ మార్కును కలియున్నారు. ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో క్షత్రియ పేరుకు రిజిస్టర్ ఓనర్‌గా జె.వి. సుబ్బరాజును గుర్తిస్తూ క్షత్రియ అన్న పదం వాడుతున్న క్షత్రియ ఫ్యామిలీ రెస్టారెంట్ పైన ఇంజక్షన్ ఆర్డర్ గ్రాంట్ చేశారు. దాంతో కూకట్‌పల్లి జిల్లా కోర్టు అడ్వకేట్ కమీషన్ను ఏర్పాటు చేసి క్షత్రియ పేరు ఉన్న బోర్డులని తొలగించాలని న్యాయవాది నవీన్ కుమార్, అడ్వకేట్ కమీషన్ వేణుగోపాల్రెడ్డి తిమ్మాపురం పోలీస్ కానిస్టేబుల్ సహకారంతో జిల్లా కోర్టు వారెంటును ఎగ్జిక్యూట్ చేసారు.

శ్రీ మహాలక్ష్మి క్షత్రియ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేతలు పాకలపాటి కృష్ణంరాజు లకు వారెంటు ప్రతులను అందించి దగ్గరుండి క్షత్రియ పేరులు ఉన్న బోర్డులను మూయించారు. ఈ సందర్భంగా న్యాయవాది నవీన్ కుమార్ ఆస్కార్ లీగల్ సర్వీసెస్, అడ్వకేట్ కమిషన్ వేణుగోపాలరెడ్డి రెస్టారెంట్ ప్రతినిధి మంతెన రాము మీడియాతో మాట్లాడారు.

ప్రభాకర్ చౌదరి కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాలకుర్తి ప్రభాకర్ చౌదరి కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ్ కుమారి తదితరులు శనివారం పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్ చౌదరి భార్య పద్మావతి క్యాన్సర్ కారణంగా మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త జేటి రామారావు, గెడ్డం సాయిబాబా, గంధం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రంగా మారింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తిరుమలతిరుపతి లడ్డు ప్రసాదం కోరుతూ వినతి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యక్షేత్రంలో తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం భక్తులందరికీ అందుబాటులో ఉంచాలని భక్తులు కోరుతున్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రంలో నిత్యపూజా కైంకర్యాలుతోపాటు భక్తుల సహాయ సహకారాలతో జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నత స్థాయి అధికారి, డిప్యూటీ ఈవో వెంకటయ్య శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణను డిప్యూటీ ఈవో వెంకటయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు ద్వారా ఆలయ అధికారులను కలసారు. భక్తులకు తిరుమల తిరుపతి నుండి శ్రీవారి లడ్డు ప్రసాదం ఈ ఆలయానికి వచ్చే స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అందించవలసిందిగా ఆలయ అధికారులు

వెంకటయ్య, నారాయణరాజుకు వినతి పత్రాన్ని అందజేసారు. జూన్ మొదటి వారంలో నిర్వహించనున్న ప్రథమ వార్షికోత్సవం, బ్రహ్మోత్సవాలు గురించి తెలుసుకున్నామన్నారు. పూర్తి వివరాలు రంపచోడవరం పరిసర గ్రామాల భక్తులకు, ప్రజలకు త్వరలో తెలియ చేస్తామన్నారు. భక్తులకు ఆలయ సిబ్బంది చేసే సేవలు చాలా సంతృప్తి కలిగిస్తుందని ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి అన్నారు.

సబ్ జైలును తనిఖీ చేసిన జడ్జి

కొత్తపేట, మేజర్ న్యూస్ : స్థానిక సబ్ జైలును కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జీ పి.రమణ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముద్దాయిల యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. జైలును తనిఖీ చేసి అక్కడ పరిస్థితిని, వసతులపై సూపరింటెండెంట్‌ను ఆరా తీశారు. అనంతరం దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఏపి ఈఏపిసెట్-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష మూడవ రోజు మే 18వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు తెలిపారు. శనివారం ఉదయం నుండి ఇంజనీరింగ్ విభాగానికి పరీక్షలు ప్రారంభమయ్యాయని, శనివారం ఒక సెషన్‌కు మాత్రమే పరీక్ష నిర్వహించినట్లు వివరించారు. శనివారం ఉదయం ఇంజనీరింగ్ విభాగానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 31,386 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 29,543 మంది పరీక్షకు హాజరయ్యారని, 1843మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 94.13శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.

అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి శనివారం ఉదయం 1113 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1060మంది పరీక్షకు హాజరయ్యారని, 53మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 95.24శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు.

వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా శనివారం గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు కథలు వినిపించడం, పుస్తక సమీక్ష చేయడం జరిగింది. ఉపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వరరావు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ చదువు యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

తీపర్రు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు గ్రామంలో శాఖా గ్రంథాలయంలో మే 18 వ తేదీ శనివారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం జరిగిందని గ్రంథాలయాధికారిని పి జయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే కథలు చెప్పించడం, కథలు వినిపించడం జరిగినది మరియు ఇన్నర్ గేమ్స్ ఆడించడం జరిగినది రిసోర్స్ పర్సన్ గా ఎస్ సత్యసాయి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో 13 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

సబ్ జైలును తనిఖీ చేసిన జడ్జి

కొత్తపేట, మేజర్ న్యూస్ : స్థానిక సబ్ జైలును కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జీ పి.రమణ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ముద్దాయిల యోగక్షే మాలను అడిగి తెలుసు కున్నా రు.జైలును తనిఖీ చేసి అక్కడి పరిస్థితిని,వసతులపై సూపరిం టెండెంట్‌ను ఆరా తీశారు.అనంతరం దస్త్రాలను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి డికంపోజర్ ద్వారా పొలంలోనే కుళ్ళబెట్టి సేంద్రీయ పదార్థాన్ని పెంచే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించాం

-ప్రధాన శాస్త్రవేత్త డా.సి.హెచ్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వరి పంట కోసిన తరువాత మిగిలిన వరి గడ్డిని కాల్చి వేయకుండా దానిని వేస్ట్ డికంపోజర్ ద్వారా పోలం లోనే కుళ్ళబెట్టి సేంద్రీయ పదార్థాన్ని పెంచే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మరుటేరు ప్రధాన శాస్త్రవేత్త డా.సి.హెచ్ శ్రీనివాస్ (భూసార విభాగం) తెలియచేశారు. ఆచార్య ఎన్. జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ కళాశాల రాజమహేంద్రవరం శనివారం జాతీయ సేవా పథకం ప్రణాళిక లో భాగంగా దొమ్మేరు గ్రామంలో మట్టినమూనా సేకరణ మరియు క్షేత్రసందర్శన, వేస్ట్ డికంపోజర్ తయారుచేసి తద్వారా వరి గడ్డిని కుళ్ళబెట్టుట గురించి ప్రదర్శన కార్యక్రమము రైతుల పొలాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట కోసిన తరువాత మిగిలిన వరి గడ్డిని కాల్చి వేయకుండా దానిని వేస్ట్ డికంపోజర్ ద్వారా పోలం లోనే కుళ్ళబెట్టి సేంద్రీయ పదార్థాన్ని పెంచే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డీకంపోజర్‌ని ఉపయోగించి పేడ, కూరగాయల వ్యర్థాలు, వ్యవసాయ వ్యర్థాలు, ఎండు కర్రలు మరియు బెరడులను వేగంగా కుళ్లివేయవచ్చు. దాని నుండి వచ్చే కంపోస్ట్ మట్టి ఎరువుగా ఉపయోగించవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యానవనాలు ఉన్నవారు వేస్ట్ డికంపోజర్‌ను సరళమైన గార్డెన్ ఇన్‌పుట్‌గా ఉపయోగించవచ్చు. ఇది నేల నత్రజని, భాస్వరం మరియు పొటాష్‌లను నేల పోషకాలుగా పొందడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమము లో గ్రామస్తులు,వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్.అధికారులు డా.కె.దక్షిణ మూర్తి,డాక్టర్ .సిహెచ్ సునీత వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్స్ డా.టి. ఉషారాణి, డా.డి.శేఖర్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా వీరభద్రరావు

సామర్లకోట, మేజర్ న్యూస్ : కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సామర్లకోట ప్రముఖ న్యాయవాది, పూర్వపు పాత్రకేయులు అయిన కొర్లమండ వీర భద్రరావు ఎన్నిక కావడం పట్ల ఆయనను సామర్లకోట శ్రీ భీమేశ్వర జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు శనివారం ఘనంగా అభినదించారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ అభినందన సభలో ఉపాధ్యక్షులు వీర భద్రరావు మాట్లాడుతూ కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులంతా తనపై ఉన్న అభిమానాన్ని మూడోసారి కనపరిచారన్నారు. వారంతా నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తూ ముందుకు సాగనున్నట్టు చెప్పారు. ఎప్పటి మాదిరి గానే బార్ అసోసియేషన్ కు సేవలను అందించ నున్నట్టు చెప్పారు. అలాగే తన విజయానికి సహకరించిన అసోసియేషన్ సభ్యులు, నాయకులందరికి భద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. కారుక్రమంలో ఉపాధ్యక్షులు భద్రరావు సతీమణి, ప్రముఖ న్యాయవాది శ్రీవాణి మాట్లాడుతూ ఎంతో పోటీ ఉన్న ఎన్నికలో 240 ఓట్లు భారీ మెజారిటీ తో విజయం సాధించడం విశేషమన్నారు. కార్యక్రమం లో భీమేశ్వర జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఆంధ్రభూమి రిపోర్టర్ గా పని చేసిన న్యాయవాది భద్రరావు న్యాయవాదిగా ఎదిగి అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా హ్యాట్రిక్ సాధించడం సామర్లకోట పట్టణానికి, పాత్రికేయ రంగానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు భద్రరావు దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ నాయకులు, సామర్లకోట – పెద్దాపురం ఆర్చేస్ట్రా ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాస్, జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు అడపా వెంకటరావు, పేమ్మాడి వీరభద్రవర్మ, డివిడి మల్లేష్, అందుగుల వీర్రాజు, తదితరులు పాల్గొని మాట్లాడారు.

పెన్షన్లు సచివాలయం సిబ్బందిచే ఇంటి వద్దకే పంపిణీ చేయాలి

- మువ్వా శ్రీనివాస్

ఎటపాక, మేజర్ న్యూస్ : వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు సచివాలయం సిబ్బందిచే ఇంటి వద్దకు వచ్చి అందించాలి అని ఎన్నికల కమిషన్ అధికారులను అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికంగా ఉందని వృద్ధులు, వికలాంగులు ఎండలో బయటకు రావాలంటే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కావున నేరుగా వారి ఇంటి వద్దకే పెన్షన్ అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వాలంటరీ వ్యవస్థ ద్వారా పింఛన్ పంపిణీ నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. లబ్ధిదారులకు కొంతమందికి అకౌంట్లో అమౌంట్ వేయడం వల్ల పెన్షన్ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున సచివాలయం సిబ్బందిచే పెన్షన్‌దారులకు వారి ఇంటి వద్దకే పెన్షన్ అందజేయాలని ఆయన సూచించారు. పెన్షన్ లో పంపిణీని టిడిపి అడ్డుకుంటుందని వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, టిడిపి ఎప్పటికీ పెన్షన్‌దారులను ఎటువంటి ఇబ్బంది పెట్టదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయవద్దని, రెగ్యులర్ ఉద్యోగులతో పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందని, దీనికి టిడిపి పార్టీకి సంబంధం లేదని ఆయన అన్నారు.

డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఫైనల్ ఫేజ్ ప్రవేశాల కౌన్సిలింగ్

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ూూూ=ఙ×ూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి తూర్పుగోదావరి జిల్లాలో గల 14 బాలికల గురుకులాల్లో మొదటి దఫా ప్రవేశాలు అనంతరం మిగిలి ఉన్న సీట్లకు కాకినాడ, సాంబమూర్తినగర్ లో గల డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఫైనల్ ఫేజ్ ప్రవేశాల కౌన్సిలింగ్ సంస్థ జిల్లా సమన్వయాధికారి జి.వెంకటరావు నేతృత్వంలో నిర్వహించారు. అన్ని కేటగిరీలలో ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సిఈసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో మిగిలిన 584 సీట్లకు సంస్థ ప్రవేశ పరీక్ష వ్రాసిన సుమారు 1069 మందిని పిలవడం జరిగింది. అందులో ఓసీ 9/10, బీసీ 36/36, బీసీ సీ 1/105, ఎస్టీ 35/38, ఎస్సీ 375/395 చొప్పున భార్తీచేయడం జరిగింది. బీసీ సీ లో మిగిలిన 104 ఖాలీలలో 94 ఖాళీలను ఎస్సీ కేటగరీ నుండి భర్తీ చేయడం జరిగింది. కౌన్సిలింగ్ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, కళాశాలల సహాయ సిబ్బంది, కౌన్సిలింగ్ కు అధిక సంఖ్యలో విద్యార్థినిలు తల్లితండ్రులు, సంరక్షకులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం

దేవాదాయ ధర్మాదాయశాఖ

కరప గ్రామం, కరప మండలం

టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కరప మండలం, కరప గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవస్థానము యొక్క ఈ దిగువ తెలిపిన భూములు కౌలుకు సాగుచేసుకునే హక్కుకు 2024-2025 సంవత్సరం ప్రథమ పంట నుండి 2026-27 సంవత్సరము రెండవ పంట వరకు అగు 3 సంవత్సరములు మాత్రమే ది.5-6-2024వ తేదీ ఉదయం గం॥ 9-00 లకు దేవాలయం వద్ద దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు సమక్షమున టెంబర్-కమ్ బహిరంగ వేలం అమరకం జరుపబడును.

వ. నెం.	గ్రామం	రి.స. నెం.	పరిమితి	భూమి స్వభావం	ధరావత్తు	సెక్యూరిటీ
1	కరప	91/1	య. 4.00 ట్లు	పల్లం	10,000/-	ఎటువంటి తగాయిదా లేని భూమి 3 సంవత్సరములు మక్తాకు సలిపడు హామిగా ఇచ్చే నిర్ణయం
2	కరప	91/1 91/2	య. 1.22 ట్లు య. 5.68 ట్లు	పల్లం	10,000/-	
		మొత్తం	య. 6.90 ట్లు			
3	కరప	270/1	య. 3.11 ట్లు	పల్లం	10,000/-	
4	కరప	270/2	య. 3.00 ట్లు	పల్లం	10,000/-	
5	కరప	270/3	య. 1.28 ట్లు	పల్లం	10,000/-	
6	కరప	278	య. 3.18 ట్లు	పల్లం	10,000/-	
7	కరప	270/3	య. 2.20 ట్లు	పల్లం	10,000/-	

మిగిలిన పాట షరతులు ఆఫీసు పనిచేయు కాలంలో అడిగి తెలుసుకొనవచ్చును. కోవిడ్ నిబంధనలు తప్పక పాటించవలెను. మరియు సదరు పాటనందు హిందువులు మాత్రమే పాల్గొనవలెను.

కరప
బి. 18-05-2024

కె.తిరుమల రవితేజ
కార్యనిర్వహణాధికారి

శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం

దేవాదాయ ధర్మాదాయశాఖ

కరప గ్రామం, కరప మండలం

టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కరప మండలం, కరప గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము యొక్క ఈ దిగువ తెలిపిన భూములు కౌలుకు సాగుచేసుకునే హక్కుకు 2024-2025 సంవత్సరం ప్రథమ పంట నుండి 2026-27 సంవత్సరము రెండవ పంట వరకు అగు 3 సంవత్సరములు మాత్రమే ది.5-6-2024 మధ్యాహ్నం గం॥ 12-00 లకు దేవాలయం వద్ద దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు సమక్షమున టెంబర్-కమ్ బహిరంగ వేలం జరుపబడును.

వ. నెం.	గ్రామం	రి.స. నెం.	పరిమితి	భూమి స్వభావం	ధరావత్తు	సెక్యూరిటీ
1	కరప	259/1 259/2	య. 2.20 ట్లు య. 2.11 ట్లు	పల్లం	10,000/-	ఎటువంటి తగాయిదా లేని భూమి 3 సంవత్సరములు మక్తాకు సలిపడు హామిగా ఇచ్చే నిర్ణయం
		మొత్తం	య. 4.31 ట్లు			
2	కొరిపల్లి	141/1	య. 1.48 ట్లు	పల్లం	10,000/-	,,
3	కరప	286	య. 3.16 ట్లు	పల్లం	10,000/-	,,
4	కరప	286	య. 3.16 ట్లు	పల్లం	10,000/-	,,
5	కరప	260 308/2	య. 1.19 ట్లు య. 0.80 ట్లు	పల్లం	10,000/-	,,
		మొత్తం	య. 1.99 ట్లు			
6	కరప	260	య. 1.19 ట్లు	పల్లం	10,000/-	,,
7	కరప	257/1 257/2	య. 1.64 ట్లు య. 1.81 ట్లు	పల్లం	10,000/-	,,
		మొత్తం	య. 3.45 ట్లు			

మిగిలిన పాట షరతులు ఆఫీసు పనిచేయు కాలంలో అడిగి తెలుసుకొనవచ్చును. కోవిడ్ నిబంధనలు తప్పక పాటించవలెను. మరియు సదరు పాటనందు హిందువులు మాత్రమే పాల్గొనవలెను.

కరప
బి. 18-05-2024

కె.తిరుమల రవితేజ
కార్యనిర్వహణాధికారి